www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 12 అక్టోబర్ 2024 5

ఏలూరు



డిఎస్‌సి అభ్యర్థులకు నేటి నుంచి శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - దెందులూరు

డిఎస్‌సి పరీక్షలకు సిద్ధమయ్యేవారి కోసం దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో వంద రోజుల డిఎస్‌సి శిక్షణా తరగతుల మెగా కార్యక్రమాన్ని ఈ నెల 12వ తేదీన విజయదశమి రోజున ప్రారంభించనున్నారు. ఈ మేరకు దుగ్గిరాలలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ, అభ్యర్థుల పేర్లు నమోదు కార్యక్రమం ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో 16,475 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రభుత్వం సిద్ధమవుతున్నందున దెందులూరు నియోజకవర్గం సహా పరిసర ప్రాంతాల్లోని అన్ని తరగతులకు చెందిన అభ్యర్థుల కోసం ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

'తీరం'పై కన్ను..!

ఉప్పు భూముల స్వాధీనానికి ప్రభుత్వం కుట్ర

పశ్చిమ తీర ప్రాంతంలో దాదాపు రెండు వేల ఎకరాలు

ఉప్పు, ఆక్వా సాగు చేసుకుంటున్న రైతులు

ప్రభుత్వ నిర్ణయంతో సర్వత్రా ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి



ఉప్పు మడులు (ఫైల్‌ఫొటో)

సముద్ర తీరంలోని ఉప్పు భూములపై ప్రభుత్వ కన్ను పడింది. ఈ భూములను స్వాధీనం చేసుకుని కార్పొరేట్లకు అప్పగించేందుకు సిద్ధమైంది. అందుకు అనుగుణంగా కేంద్రం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో తీర ప్రాంతంలో ఉప్పు, ఆక్వా సాగు చేసుకుంటున్న పేద రైతులు తమ భూములు కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. ప్రభుత్వ నిర్ణయంపై తీర ప్రాంత గ్రామాల ప్రజల్లో తీవ్ర అలజడి నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు మండలాల్లో 19 కిలోమీటర్ల మేర తీరప్రాంతం విస్తరించి ఉంది. జిల్లాలోని తీర ప్రాంతంలో దాదాపు రెండు వేల ఎకరాల భూములున్నాయి. గతంలో ఈ భూముల్లో రైతులు ఉప్పు సాగు చేసేవారు. డిసెంబర్‌లో మడులు కట్టగా, జనవరి నుంచి ఉప్పు సాగు ప్రారంభమయ్యేది. వర్షాలు కురిసే వరకూ ఈ సాగు సాగేది. ప్రభుత్వం నుంచి సరైన ఆదరణ లేకపోవడం, ఉప్పునకు సరైన ధర లేకపోవడం వంటి కారణాలతో రైతులు ఉప్పుసాగు నుంచి తప్పుకున్న పరిస్థితి ఉంది. ప్రస్తుతం నరసాపురం మండలంలోని పెదమైనవానిలంక, వేములదీవి, తూర్పుతాళ్లులో మాత్రమే దాదాపు 400 ఎకరాల్లో ఉప్పుపంట సాగవుతోంది. ఇతర గ్రామాల్లో ఉప్పు భూములను చెరువులుగా మార్చుకుని రైతులు ఆక్వాసాగు చేసుకుంటున్నారు. వేములదీవి గ్రామంలోని 500 ఎకరాల తీర ప్రాంత భూములను ఆక్వా చెరువులుగా మార్చి ప్రభుత్వమే రైతులకు హెక్టారు చొప్పున పట్టాలు సైతం ఇచ్చింది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం, ఆ తర్వాత 2019-24 మధ్య కొనసాగిన వైసిపి ప్రభుత్వం నరసాపురం మండలం బియ్యపుతిప్పలో ఫిషింగ్ హార్బర్ నిర్మిస్తామని పెద్దఎత్తున హడావుడి చేశాయి. గత వైసిపి ప్రభుత్వం ఫిషింగ్ హార్బర్‌కు శంకుస్థాపన సైతం చేసింది. మాటల్లో తప్ప చేతల్లో ఒక్క అడుగూ ముందుకు పడని పరిస్థితి. ఫిషింగ్ హార్బర్ నిర్మాణం జరిగితే ఆప్రాంతం అభివృద్ధి చెందడంతోపాటు, మత్స్యకారులకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. ఇప్పుడు తీరప్రాంతంలోని ఉప్పు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు చూడటం అత్యంత దారుణంగా చెప్పొచ్చు. ప్రభుత్వ నిర్ణయంతో ఉప్పు భూములను సాగు చేసుకుంటున్న పేదరైతులు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది.

పర్యావరణానికి పెనుముప్పు

ఇప్పటికే కాలుష్యం కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న జిల్లా ప్రజలకు ప్రభుత్వ నిర్ణయం పెనుశాపంగా మారే ప్రమాదం ఏర్పడింది. జిల్లాలో పెద్దఎత్తున పరిశ్రమల కాలుష్యం పంట కాలువల్లో కలిసి తాగేందుకు గుక్కెడు నీరు లేకుండాపోయింది. కాలుష్యంతో కిడ్నీ, కేన్సర్ వంటి రోగాలు జనాన్ని పట్టిపీడిస్తున్నాయి. తీర ప్రాంత భూములను సైతం కార్పొరేటర్లకు అప్పగిస్తే పర్యావరణానికి తీవ్ర విఘాతం ఏర్పడనుంది. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు చిత్తడి నేలలు ఏవిధంగా మేలు చేస్తాయో.. తీర ప్రాంత నేలలు సైతం పర్యావరణాన్ని కాపాడుతాయి. చిత్తడి నేలల రక్షణకు ప్రత్యేక చట్టాలను ఏర్పాటు చేసుకుని కాపాడుకుంటున్నాం. తీర ప్రాంత నేలలను మాత్రం ఇష్టానుసారంగా కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు జరుగుతున్నాయి. పరావ్యరణానికి కంచుకవచంలా ఉంటున్న తీర ప్రాంత భూములను కార్పొరేట్లకు కట్టబెట్టి నాశనం చేయాలని చూస్తున్న ప్రభుత్వ తీరు సర్వత్రా ఆందోళన రేకెత్తిస్తోంది. తీర ప్రాంతాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని జరుగుతున్న కుట్రపై జనాల్లో పెద్దఎత్తున చర్చ సాగుతోంది. అంతేకాకుండా పేదరైతులు పెద్దసంఖ్యలో రోడ్డున పడే పరిస్థితి ఏర్పడనుంది. ప్రభుత్వ కుట్రను గ్రహించి తీరప్రాంత భూములను కాపాడుకునేందుకు ప్రజలు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

ప్రజలకు దసరా శుభాకాంక్షలు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



ప్రజాశక్తి - ఏలూరు

జిల్లా ప్రజలకు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి అని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగ జిల్లా ప్రజలందరికీ మేలు చేయాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రతిఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలి

కలెక్టర్ కె.వెట్రిసెల్వి



దసరా పండుగను పురస్కరించుకుని కలెక్టర్ కె.వెట్రిసెల్వి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ ప్రతిఒక్కరీ జీవితాల్లో వెలుగులు నింపి విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు అంతా మంచి జరగాలని, అనుకున్న పనులు జరగాలని ఆకాంక్షించారు.

అందరికీ విజయాలు సమకూర్చాలి

ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్



ఏలూరు జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ఎస్‌పి ప్రతాప్‌శివకిషోర్ విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే వేడుకను ప్రతిఒక్కరూ ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతికార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

మద్యం షాపులకు ముగిసిన దరఖాస్తుల గడువు

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 10,701 దరఖాస్తులు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

నూతన మద్యం షాపులకు చివరి రోజైన శుక్రవారం సాయంత్రం 6:50 నిమిషాలకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 10,701 దరఖాస్తులు వచ్చాయి. శుక్రవారంతో దరఖాస్తులకు గడువు ముగిసిన నేపథ్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఒక్కరోజే సుమారు రెండు వేల దరఖాస్తులు వచ్చాయి. ఏలూరు జిల్లాకు మొత్తం 5,339 దరఖాస్తులు రాగా పశ్చిమగోదావరి జిల్లాకు 5,362 వచ్చాయి. ఏలూరు జిల్లాలో గురువారం సాయంత్రానికి 4,275 దరఖాస్తులు రాగా శుక్రవారం ఒక్కరోజు 1,064 వచ్చాయి. ఇక ఏలూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో మొత్తం 709 దరఖాస్తులు వచ్చాయి. గురువారం సాయంత్రానికి 343 దరఖాస్తులు రాగా శుక్రవారం ఒక్కరోజు 366 వచ్చాయి. శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు ఆఫ్‌లైన్ దరఖాస్తులు పూర్తికాగా ఆన్‌లైన్ దరఖాస్తులు కొనసాగుతున్నాయి. అర్ధరాత్రి వరకు ఈ ప్రక్రియ కొనసాగే అవకాశం ఉంది. దీంతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. దరఖాస్తుల ప్రక్రియ ముగియడంతో 12, 13 తేదీల్లో పరిశీలించి 14వ తేదీన షాపుల కేటాయింపునకు వచ్చిన దరఖాస్తులను డ్రా తీయనున్నారు. డ్రా లో షాపు వచ్చిన వారి వద్ద నుంచి అదేరోజు షాపు లైసెన్స్ ఫీజు కట్టించుకుని లైసెన్స్ మంజూరు చేయనున్నారు. 16వ తేదీ నుంచి లైసెన్స్ పొందిన అభ్యర్థులు ఆయా దుకాణాల్లో మద్యం అమ్ముకోవచ్చు. డ్రా ప్రక్రియ కోసం పశ్చిమగోదావరి జిల్లాలో పెదఅమిరంలోని నిర్మలాదేవి కళ్యాణ మండపంలో ఏర్పాట్లు చేశారు. ఏలూరు జిల్లాకు సంబంధించి ఏలూరు మినీబైపాస్‌లోని చలసాని గార్డెన్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు.

నాకు న్యాయం చేయండి..!

ఇంటి స్థలం భూమిని పరిరక్షించాలని వృద్ధురాలి వినతి

ప్రజాశక్తి - టి.నరసాపురం


తన పెద్ద కుమారుడు, విఆర్‌ఒ కలిసి 27 సెంట్ల ఇంటి స్థలం భూమిని అక్రమ విక్రయాలు చేపట్టారని, తన భూమిని పరిరక్షించి రక్షణ కల్పించి న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని బంధంచర్ల గ్రామానికి చెందిన వృద్ధురాలు ఓబిళ్లనేని చుక్కమ్మ రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనకు జరిగిన అన్యాయాన్ని ఆమె విలేకర్ల సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా చుక్కమ్మ మాట్లాడుతూ తనకు ఐదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారని, అందరికీ వివాహాలు జరిగి ఎవరికి వారు జీవిస్తున్నారని, తాను ప్రభుత్వం అందిస్తున్న వృద్ధాప్య పింఛన్‌తో జీవనం సాగిస్తున్నానని చెప్పారు. ఈ క్రమంలో బంధంచర్ల గ్రామంలో తనకు సర్వే నెంబర్ 21/5లో 0.27 సెంట్ల ఇళ్లస్థలం ఉందన్నారు. ఆ భూమిని కుమారులు, కుమార్తెలకు ఎవరికి పంచలేదన్నారు. ఆ భూమిని అందరికీ సమానంగా పంచాలని అనుకుంటున్న సమయంలో పెద్ద కుమారుడు ఓబిళ్లనేని వీరభద్రరావు కుటుంబ సభ్యులకు కాని తనకు కానీ తెలియకుండా స్థానిక విఆర్‌ఒ సాయంతో 14.5 సెంట్లు తన మనవడు రేవంత్‌సాయి పేరున అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, అంతేకాకుండా స్థానికంగా వాసిరెడ్డి గణేష్ అనే వ్యక్తికి 1.5 సెంట్లు అక్రమంగా విక్రయించాడని తెలిపారు. భూమిపై పూర్తి హక్కుదారురాలైన తనకు తెలియకుండానే విఆర్‌ఒ ద్వారా ఫ్యామిలీ సర్టిఫికెట్ చేయించి అక్రమ రిజిస్ట్రేషన్, విక్రయాలు చేసి తమను మోసగించారని, అసలు నా అనుమతులు లేకుండా రిజిస్ట్రేషన్ ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయంపై తన పెద్ద కుమారుడు ఓబిళ్లనేని వీరభద్రరావును ప్రశ్నించగా చంపుతామని బెదిరించినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ విషయంపై విచారణ చేపట్టాలని, తన 0.27 సెంట్ల స్థలాన్ని పరిరక్షించాలని అక్రమ విక్రయాలు, రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరింది. న్యాయం చేయాలని ఆమెతో పాటు మిగిలిన నలుగురు కుమారులు కోరుతున్నారు.



న్యాయం చేయాలని కోరుతున్న బాధితురాలు, ఆమె కుమారులు

బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



సర్టిఫికెట్లు అందిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

ప్రజాశక్తి - ఏలూరు

సమాజంలో ఆడ, మగ అనే తేడా లేదని, అంతా సమానమని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు బాలికలను, బాలికా సంరక్షణ కోసం పాటుపడుతున్న ఉద్యోగులను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలకు విశిష్టమైన స్థానం ఉందన్నారు. నేటి మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లలకు కల్పిస్తున్న అవకాశాలు అందిపుచ్చుకుని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సమాజంలో బాలికల విలువలు చాలా ఉన్నతమైనవన్నారు. అందుకు అనుగుణంగా క్రమశిక్షణ, పట్టుదల, మానసిక వికాసం, ఆత్మవిశ్వాసం కలిగినప్పుడు మరింత విలువైనదిగా ఉంటుందన్నారు. సమాజంలో మహిళలు స్వావలంబన దిశగా అడుగులు ముందుకు వేయడం శుభపరిణామన్నారు. ప్రతి బాలిక ఉన్నతంగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు తేగలరన్నారు. బాలికలకు సామాజికంగా, ఆర్థికంగా, మానసికంగా భరోసానివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాలికలకు రక్షణ కల్పించడంతోపాటు వారికి చక్కని చదువు, ఆరోగ్యం అందించాలని, వారి సంక్షేమానికి కృషి చేయడంలో తల్లిదండ్రులతోపాటు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలను ఎదిరించి మంచిగా చదువుకుంటున్న పలువురు బాలికలను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ కె.పద్మావతి, డిసిపిఒ సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జెసి, ఎస్‌పి

ఆడపిల్లను రక్షిద్దాం ..చదివిద్దాం

ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్, జెసి పి.ధాత్రిరెడ్డి

ఆడపిల్లలు కేవలం ఉపాధ్యాయులు, డాక్టర్లు, ఇంజినీర్లుగా మాత్రమే కాకుండా పోలీసు, ఆర్మీ, స్పోర్ట్స్ తదితర అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్ అన్నారు. జిల్లా మహిళా అభివృద్ధి, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వట్లూరులోని టిటిడిసిలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్‌శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బాలికల సంరక్షణకు పాటుపడతామని అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆడపిల్లలు కేవలం కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. పెద్దపెద్ద కలలు కనాలని, ఆ కలలను సాకారం చేసేందుకు ప్రతిఒక్కరూ సాధన చేయాలన్నారు. బాలికలు విద్యలో ముందంజలో ఉన్నారనడానికి నూజివీడులోని ట్రిపుల్ ఐటి నిదర్శనమన్నారు. అక్కడ 70 శాతం మంది బాలికలు చదువుకుంటున్నారన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా సమస్య ఎదురైతే 1098, 100 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలన్నారు. బాలికల నృత్య ప్రదర్శన బాగుందని ఎస్‌పి అభినందించారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ఆడ పిల్ల అంటే భారం కాదని, వారు తమ ఆస్తి అని తల్లిదండ్రులు గర్వపడే విధంగా ఎదగాలన్నారు. ఎంచుకున్న లక్ష్యం ఉన్నతంగా ఉండాలని బాలికలకు సూచించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలను ఎదుర్కొని వాటి నుంచి బయటపడి చదువుకుంటున్న పలువురు బాలికలు తమ అనుభవాలను వివరిస్తూ బాగా చదువుకుని ఉపాధ్యాయులుగా, ఇంజినీర్లుగా, డాక్టర్లుగా ఎదుగుతామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రతిభావంతులుగా ఉన్న నాయకుల వేషధారణలో పలువురు బాలికలు అందరినీ ఆకర్షించారు. అనంతరం జిల్లాలోని బాలికలు జాతీయస్థాయిలో వారి వారి ప్రతిభను కనబరిచి, వివిధ రంగాల్లో జాతీయస్థాయిలో అవార్డులు పొందిన బాలికలు అందరికీ మెరిటోరియస్ సర్టిఫికెట్లను అందజేశారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన తొమ్మిది మంది బాలికలకు సర్టిఫికెట్లను అందజేశారు. బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్న ఉద్యోగులకు సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం టిటిడిసి ఆవరణలో ఎస్‌పి, జెసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, ఐసిడిఎస్ పీడీ కె.పద్మావతి, జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఎన్ఎస్.కృపావరం, జిల్లా బిసి సంక్షేమాధికారి ఆర్.నాగరాణి, డిసిపిఒ సూర్యచక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

దసరా.. సరదా @ నూజివీడు

మైసూర్ తరహాలో నూజివీడులో దసరా వేడుకలు

ప్రజాశక్తి - ఏలూరు, నూజివీడు

'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా.. దశమి వచ్చిందయ్యా... దశనే మార్చిందయ్యా..' అంటూ సాగే ఈ పాట బాలకృష్ణ నటించిన లారీ డ్రైవర్ సినిమాలోనిది. దసరా ప్రాముఖ్యతను తెలియజేస్తూ సాగిన ఈ పాట ఆద్యంతం పండుగ ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఏ పండుగ సందర్భంలో ఆ పండుగకు సంబంధించిన పాటలను పాడుకోవడం పల్లెసీమల్లో ప్రతిచోటా తారసపడేదే.. మిగతా పండుగల సంగతెలా ఉన్నా దసరా పండుగంటే ఓ ఉత్సాహం.. మరోరకమైన సరదా. ఇక దసరా పండుగలో దర్శనమిచ్చే కళారూపాలు ఆద్యంతం ఆకట్టుకుంటాయి. 'అయ్యవారికి చాలు ఐదు వలహాలు...పిల్లలకు చాలు పప్పుబెల్లాలు' అంటూ సాగే పిల్లల సరదాలు దసరా వేడుకల్లో ముచ్చటగొల్పుతాయి. ఏటేటా దసరా ఉత్సవాల్లో సరికొత్తగా సాగుతుండటం, పండుగ చేసుకోవటం తెలుగువారికి తెలిసిందే.. రాష్ట్రంలో విజయవాడతోపాటు నూజివీడులో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. దసరా నిజంగా అందరికీ సరదా పంచే పండుగే. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిరూపంగా ఈ పండుగను దేశవ్యాప్తంగా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. మనదేశంలో మైసూర్ తర్వాత అంతటి ప్రాముఖ్యతతో జరుపుకునేది ఏలూరు జిల్లా నూజివీడులోనే. అందుకే నూజివీడును ఆంధ్రా మైసూరు, సెకండ్ మైసూరుగా పిలుస్తుంటారు. ప్రపంచంలో ఏ ప్రాంతంలో ఉన్నా దసరా పండుగకు మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ తమ సొంత ప్రాంతమైన నూజివీడు వచ్చి దసరా ఉత్సవాలను వీక్షించటం ఇక్కడి ప్రజలకు ఆనవాయితీ. ఇంకో మరో ముఖ్యమైన విషయమేమిటంటే కులం, మతం, ప్రాంతం అంటూ ఎలాంటి బేధాలు లేకుండా అందరూ ఐక్యంగా జరుపుకునే పండుగ ఇది. అన్ని పనుల్లో సమైక్యతా భావన అడుగడుగునా తొణికి సలాడుతుంటుంది.



దసరా సంబరాల్లో కళారూపాలు

పండుగ ఏదైనా ఐకమత్యంతోనే..

సంక్రాంతి, దసరా, దీపావళి, రంజాన్, క్రిస్మస్ ఇలా పండుగ ఏదైనా నూజివీడు ప్రాంతంలో ఎలాంటి బేషజాలు లేకుండా అందరూ ఐక్యంగా జరుపుకుంటూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. పరస్పర సహకారంతో ఈ పండుగల్లో పాల్గొనటం ద్వారా మతసామరస్యం ఇక్కడి వెల్లివిరుస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. దసరా ఉత్సవాల నిర్వహణలోనూ, కమిటీల్లోనూ, దుకాణాల ఏర్పాటు, కళారూపాల ప్రదర్శనలు ఇలా ఏ కార్యక్రమం తలపెట్టినా కుల, మతాలకు అతీతంగా అందరూ పాల్గొనడం ఇక్కడి చైతన్యానికి ప్రతిరూపం. నూజివీడు పట్టణంలోని రామాయమ్మారావుపేట వినాయకచవితి వేడుకల్లోనూ మత సామరస్యం వెల్లివిరిసింది. స్థానికంగా ఉన్న ముస్లిం యువకుడు హుస్సేన్ చవితి వేడుకల్లో గణేష్ లడ్డూ ప్రసాదాన్ని రూ.8111కు దక్కించుకున్నాడు. సంప్రదాయబద్ధంగా తలకు కండువా చుట్టుకుని వేలంపాటలో లడ్డూప్రసాదాన్ని దక్కించుకుని ఊరేగింపుగా తన ఇంటికి తీసుకెళ్లారు.

అంబరాన్నంటే సంబరాలు

ప్రపంచంలో కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో దసరా ఉత్సవాలు ఎంతో పేరొందాయి. ఆంధ్రా మైసూరుగా నూజివీడు పేరుగాంచింది. దాదాపు 116 సంవత్సరాలపాటు క్రమం తప్పకుండా నిర్విరామంగా ఈ ఉత్సవాలను ఇక్కడి జమీందారులు నిర్వహిస్తూ వస్తున్నారు. 1952 నుంచి ఇప్పటి వరకూ కొనసాగుతూ 72వ వార్షికోత్సవాన్ని ఈ ఏడాది నిర్వహిస్తున్నారు. మైసూరులో వడయార్ రాజా వంశీయులు మాదిరిగానే ఉయ్యూరు రాజా వారు జమ్మి కొట్టి అమ్మవారికి పూజ చేయడం, గౌరవ సూచకంగా తుపాకీ పేల్చి దసరా ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా ప్రారంభిస్తారు. కుల, మత, ప్రాంతం వంటి ఎలాంటి బేధాలు లేకుండా ప్రజానీకం ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. ప్రస్తుతం దసరా సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. ఈ ఉత్సవాలను తిలకించేందుకు ఉమ్మడి కృష్ణా నుంచే కాకుండా ఉభయగోదావరి, తెలంగాణా నుంచి కూడా వేలాదిగా తరలొస్తున్నారు.



బుట్టబొమ్మలు

ఎటుచూసినా రాచరికపు ఆనవాళ్లే

గతంలో ఏడు సంస్థానాలకు రాజధానిగా భాసిల్లిన నూజివీడు రాచరికపు కోటలకు నిలయంగా ఉండేది. తమ కోటలను శత్రువుల బారి నుంచి రక్షించుకునేందుకు గుర్రాలు, కుక్కల గేట్లను సైతం నిర్మించారు. నేటికీ ఆ గేట్లు అలాగే ఉన్నాయి. కీర్తిశేషులు డాక్టర్ ఎంఆర్.అప్పారావు తండ్రి రాజా మేకా వెంకటాద్రి అప్పారావు (ఉయ్యూరు ఎస్టేట్) నాయకత్వంలో దసరా ఉత్సవాలను రంగరంగ వైభవంగా నిర్వహించడం ప్రారంభించారు. దాదాపు ఐదు దశాబ్దాలకుపైగా ఆయన నేతృత్వంలో ఈ ఉత్సవాలు సాగాయి.

ఏటా జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ ద్వారా అఖిల భారత చెడుగుడు పోటీలు దసరా ఉత్సవాల సందర్భంగా ఏటేటా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ ఏడాది 72వ వార్షిక అఖిల భారత చెడుగుడు పోటీలు పురుషులు, మహిళల ఆహ్వాన కబడ్డీ పోటీలు జరగనున్నాయి. పోటీల అనంతరం విజేతలకు బహుమతుల ప్రదానం జరుగుతుంది.

సరదాగా దసరా ఉత్సవాలు

కొలుసు పార్థసారధి, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి

నూజివీడులో జరిగే దసరా ఉత్సవాలకు ఎంతో పేరుంది. నేను ఎంఎల్‌ఎగా ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గంలో ఈ ఉత్సవాలు జరుగుతుండటం ఎంతో ముదావహం. ఈ ఉత్సవాల్లో సాంస్కృతిక వైభవం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. మతసామరస్యం అడుగడుగునా తొణికిసలాడుతుంది. ఊర్లకు ఊర్లే ఇక్కడికి తరలొస్తుంటాయి. వందలాది కళారూపాల ప్రదర్శన దసరాలో బాగా ఆకట్టుకుంటుంది. దసరా ఉత్సవాలు విజయవంతం కావాలని కోరుకుంటున్నా.

మైసూర్ తరహాలో దసరా ఉత్సవాలు

పి.సత్యనారాయణ, దసరా ఉత్సవాల నిర్వహణా కమిటీ కార్యదర్శి

విద్యుద్దీపాల ధగధగలతో పట్టణ నడిబడ్డున జమీందారులు ప్రతిష్ఠించిన శ్రీ కోట మహిసాసురమర్ధని అమ్మవారి ఆలయం దసరా ఉత్సవాలకు కేంద్రంగా కొనసాగుతోంది. మైసూరు తరహాలో ఇక్కడ దసరా ఉత్సవాలు నిర్వహిస్తారని పూర్వీకుల నుంచి ప్రతీతి. దసరా ఉత్సవాల పది రోజులూ పట్టణంలో జమీందారుల పాలనకు ప్రతీకగా ఉన్న కుక్కలగేటు, గుర్రంగేట్లను విద్యుద్దీపాలతో అలంకరిస్తారు.

200 ఏళ్ల చరిత్ర

రామిశెట్టి మురళీకృష్ణకుమార్, నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ అధ్యక్షులు

200 ఏళ్ల క్రితం ఉయ్యూరు రాజా నూజివీడులో దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. గుర్రాల గేటు వద్ద ఉన్న ఆయుధగారంలోని ఆయుధాలకు ఎస్టేట్‌లోని జమ్మిచెట్టు వద్ద పూజ చేసి దసరా ఉత్సవాన్ని ప్రారంభించే ఆనవాయితీ నేటికీ కొనసాగుతోంది. ఉయ్యూరు రాజా హయాంలో 14 ఎస్టేట్లకు చెందిన ఏనుగుల అంబారీ, ఒంటెలు, గుర్రపు స్వారీలతో పెద్ద ఊరేగింపు జరిగేది. కోలాటాలు, కత్తిసాము, గారడీలు, మేజువాణిలతో సంబరాలు సాగేవి. వెంకట్రాద్రి అప్పారావు మైసూరులో ఉత్సవాలను తిలకించి అక్కడి మాదిరిగానే బుట్టబమ్మలను తయారు చేయించి నూజివీడులో జరిగే ఉతవ్సాల్లో ప్రదర్శింపజేసేవారు. నేటికీ ఈ సంప్రదాయం కొనసాగుతోంది.

చౌక ధరలకు నిత్యావసరాలు

ఎంఎల్‌ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్



ఇటు రైతులకు ఎలాంటి నష్టమూ రాకుండా, మరోవైపు వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా నిత్యావసరాలు, కూరగాయలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలూ చేస్తోందని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక పత్తేబాదలోని రైతుబజార్లో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యవసరాల తగ్గింపు ధరల కౌంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రజలకు నిత్యవసరాలు అందుబాటు ధరల్లో అందించే లక్ష్యంతో ప్రత్యేక కౌంటర్లు రైతుబజార్లో ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కౌంటర్లో బహిరంగ మార్కెట్లో రూ.125 ఉన్న పామాయిల్ ప్యాకెట్ రూ.110కి, బహిరంగ మార్కెట్లో రూ.138 ఉన్న సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ రూ.124కు, టమాటాలు రూ.40, రూ.46కు, కర్నూలు రకం ఉల్లిపాయలు రూ.30కు అమ్మే ఏర్పాట్లు చేశామన్నారు. వినియోగదారులు రేషన్‌కార్డుగాని, ఆధార్ కార్డుగాని చూపించి ఈ సరుకులను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు, వ్యాపారస్తులకు నష్టం రాకుండా, వినియోగదారులు ఇబ్బంది పడకుండా పది, పదిహేను రోజుల్లో అన్ని నిత్యావసరాలపై ఒక కచ్చితమైన ధర నిర్ణయిస్తామని ఆయన తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి సత్యనారాయణరాజు, డిప్యూటీ తహశీల్దార్ కె.రమేష్‌కుమార్, ఆయిల్ మర్చంట్స్ ఛాంబర్ అధ్యక్షులు నేరెళ్ల రాజేంద్ర, రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్లు సుధాకర్, వినోద్‌బాబు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆర్‌జియుకెటిలో త్వరలో పైపులైన్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ఆర్‌జియుకెటి క్యాంపస్‌లో ప్రారంభం నుంచి పెండింగ్‌లో ఉన్న వ్యర్థ నీటిని తొలగించడానికి పైపులైను పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ విషయమై నూజివీడు ఆర్‌జియుకెటి క్యాంపస్ నిర్దేశకులు ఆచార్య ఎస్.అమరేంద్రకుమార్ క్యాంపస్ నుంచి వ్యర్థ నీటిని తొలగించడానికి పైపులైన్ నిర్మాణం కోసం నూజివీడు మున్సిపాలిటీలో ఒప్పందంపై సంతకం చేశారు. దీనికి సంబంధించిన పనులు అతి త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇది జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

రహదారిపై ఒరిగిన వృక్షం

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి-భీమవరం ప్రధాన రహదారిలో మండలంలోని అల్లూరు -, రామచంద్రపురం గ్రామాల మధ్యలో వృక్షం శుక్రవారం సాయంత్రం రోడ్డుపైకి ఒరిగింది. రోడ్డుపై వృక్షం ఒరగడంతో ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వృక్షం రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించి వెంటనే రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాన్ని తొలగించాల్సిందిగా వాహనదారులు కోరుతున్నారు.

పోలవరం ఎంపిడిఒగా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పోలవరం

పోలవరం ఎంపిడిఒగా శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇఒపిఆర్‌డిగా విధులు నిర్వహించిన ఆయన ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

అధికారుల బదిలీలు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని డిఆర్‌డిఎలో పని చేస్తున్న సిబ్బంది సాధారణ బదిలీలో భాగంగా నలుగురు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు బుట్టాయగూడెం క్లస్టర్ సీసీగా పనిచేస్తున్న పి.అరుణకుమారి జీలుగుమిల్లికి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో వి.దుర్గారావు వచ్చారు. ఎన్‌ఆర్.పాలెం క్లస్టర్ సీసీగా పనిచేస్తున్న సిహెచ్.సత్యనారాయణ జీలుగుమిల్లికి బదిలీ కాగా ఆ స్థానంలో డి.వరలక్ష్మి జంగారెడ్డిగూడెం నుంచి వచ్చారు. కోట రామచంద్రపురం క్లస్టర్ సీసీగా పనిచేస్తున్న ఎంవిఆర్.కుమారి జంగారెడ్డిగూడేనికి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో పి.ప్రసాద్ జంగారెడ్డిగూడెం నుంచి వచ్చారు. ఎఫ్‌పిఒ సీసీగా పనిచేస్తున్న సిహెచ్.రిబకమ్మ స్థానంలో జి.సుధాకర్ వేలేరుపాడు నుంచి వచ్చారు.

విలేకర్లమంటూ ఇద్దరు వ్యక్తుల దందా

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

రాజవరం పంచాయతీ పరిసర ప్రాంతాల్లో ఇరువురు వ్యక్తులు విలేకర్లమంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు, రైతులు గగ్గోలు పెడుతున్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద పలువురు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. రోషన్‌కుమార్‌బాబు, వంశీ ఇరువురు వ్యక్తులు మట్టి, ఇసుక ట్రాక్టర్ల నుంచి వసూళ్లు చేస్తున్నారని, ఇవ్వనివారిపై దౌర్జన్యానికి దిగుతున్నారని చెప్పారు. ఎర్రకాలువ వంతెనపై తెల్లవారుజాము వేళల్లో కాపు కాసి బియ్యం లోడులతో వెళ్తున్న వాహనాలను ఆపి భారీ మొత్తంలో సొమ్ములు దండుకుంటున్నారన్నారు. ఇటీవల ప్యాసింజర్ ఆటోలో ఒక మహిళ సుమారు 50 కేజీల రేషన్ బియ్యాన్ని తీసుకెళ్తుండగా ఆపి భయపెట్టి డబ్బులు వసూలు చేశారన్నారు. ఇసుకను తీసుకెళ్లే ఎడ్లబళ్లను సైతం వదలడం లేదని ఇసుక రవాణాపై అవగాహన లేని వ్యక్తులు సొమ్ములు ఇచ్చుకొని నష్టపోతున్నారన్నారు. రైతులు పొలంలో మట్టిని తీసుకెళ్తున్న సమయంలో కూడా ఇదే విధమైన బెదిరింపులకు పాల్పడి డబ్బులు ఇద్దరు యువకులు వసూలు చేస్తున్నారని వాపోయారు. కాగా దీనిపై ఎస్ఐ వి.చంద్రశేఖర్ మాట్లాడుతూ విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మంత్రిని కలిసిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

రాష్ట్ర గృహ నిర్మాణ, పౌర సంబంధాల సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని నూజివీడు ఎంపిడిఒ రాఘవేంద్రనాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ కృషి చేయాలని ఎంపిడిఒకు మంత్రి పార్థసారధి సూచించారు.

పశువుల షెడ్ల నిర్మాణానికి రాయితీ

ప్రజాశక్తి - ఉంగుటూరు

పాడి రైతులకు ప్రభుత్వం పశువులు షెడ్ల నిర్మాణం, పాడి గేదెల కొనుగోలు కోసం 38 యూనిట్లు (గోకులం షెడ్లు) మంజూరు చేసిందని పశు వైద్యాధికారి పి.అశోక్ కుమార్ తెలిపారు. ఒక్కో షెడ్డుకు రూ.2.30 లక్షలు ఇవ్వనుందని చెప్పారు. ఇందులో పాడి రైతు 30 శాతం వాటా కాగా మిగతా 70 శాతం ప్రభుత్వం రాయితీగా ఇవ్వనుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక, బిల్లులు సమస్తం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ద్వారా చెల్లిస్తారని చెప్పారు. నారాయణపురంలో ఎంపికైన లబ్ధిదారుడు తిర్లంగి నరసరావు షెడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. టిడిపి నాయకులు, మాజీ ఎంపిపి గోలి శ్రీనివాసరావు, జనసేన నాయకుడు గురువెల్లి ప్రసాద్ కళింగ, జనసేన పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు తమ్మినేని సాయి పాల్గొన్నారు.

నేడు పోలవరంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి - పోలవరం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పోలవరం మండల ప్రజలకు పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్ సరసమైన ధరలకు అందించేందుకు అక్టోబర్ 12వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ సాయిరాజు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పోలవరం గ్రామంలోని పెద రామాలయం వీధిలో ఉన్న చోడిశెట్టి రాంబాబు షాపు వద్ద ఒకొక్క రైస్ కార్డుదారునికి ఒక్కొక్క పామాయిల్ ప్యాకెట్ రూ.110 రూపాయల చొప్పున మూడు ప్యాకెట్లు, సన్ ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ రూ.124 చొప్పున ఒకటి ప్రత్యేక కౌంటర్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాజీ ఎంఎల్‌ఎకు పలువురి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ముసునూరు

నూజివీడు మాజీ ఎంఎల్ఎ మేకా వెంకటప్రతాప్‌అప్పారావుకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అప్పారావుకు వైసిపి ముసునూరు మండల నాయకులు కోటగిరి రాజా నాయన, వరికూటి ప్రతాప్, పేరం కృష్ణ, రేగుల గోపాల కృష్ణ, రేగుల లోకేశ్వరరావు, రేగుల నరసింహరావు, గుంటూరు రంగారావు, నగుళ్ల రాంబాబు, బుడుపుల అశోక్, కంబాల రాంబాబు, కంబాల దాసు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపిడిఒ పద్మావతి దేవి

బాల్యవివాహాలను అరికట్టేందుకు కార్యాచరణ

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

బాల్యవివాహాలను అరికట్టడానికి అనేక శాఖలను సమన్వయ పరచి కార్యాచరణతో ముందుకెళ్తామని నూజివీడు ఆర్‌డిఒ ఎం.వాణి తెలిపారు. సబ్ కలెక్టర్ సమావేశ మందిరంలో నూజివీడు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూజివీడు డివిజన్‌లో బాల్యవాహాలు జరగరాదన్నారు. బాలికలందరు మంచి లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నూరని, ఎంపిడిఒ రాఘవేంద్రనాథ్, స్నేహ వైస్ డైరెక్టర్ నగేష్ పాల్గొన్నారు. అనంతరం అటవీ శాఖాధికారులు మొక్కలు నాటారు. చదువులో ప్రతిభ కనపరచినవారికి, ఆట, వ్యాసరచనలో ప్రతిభ కనపరిచిన సర్టిఫికెట్లు అందించారు.

భీమడోలు : మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి భీమడోలు సెక్టార్ పర్యవేక్షకులు నూర్జహాన్ బేగం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఒ పద్మావతిదేవితో పాటు ఎంఇఒ భాస్కరకుమార్ హాజరయ్యారు. అనంతరం భీమడోలు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తూ నినాదాలు చేశారు.

బుట్టాయగూడెం : ఎంపిడిఒ కార్యాలయంలో కిశోర బాలికలు, తల్లులు, డ్వాక్రా మహిళలు, అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తహశీల్దార్ పి.రమేష్ హాజరయ్యారు.

నిడమర్రు : నిడమర్రు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ విజయకుమారి, సిఐడిఎస్ సూపర్‌వైజర్ రూప వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికలు, అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

ఉంగుటూరు : చేబ్రోలు బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో శుక్రవారం అవగాహనా సదస్సును ఐసిడిఎస్ చేబ్రోలు సెక్టార్ సూపర్‌వైజర్ శారదామణి ఆధ్వర్యంలో నిర్వహించారు. బాదంపూడిలో సెక్టార్ సూపర్‌వైజర్ బివి.శ్రీలక్ష్మి నేతృత్వం వహించారు. కిశోర బాలికలు, తల్లితండ్రులు గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

ముసునూరు : మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల వద్ద చోట్ల అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో అవగాహనా సదస్సును ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముసునూరు గ్రామ సర్పంచి కొండేటి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి : ఎంపిడిఒ కార్యాలయం వద్ద సిడిపిఒ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిపి రాంబాబు మాట్లాడారు. తహశీల్దార్ ప్రమాద్వర పాల్గొన్నారు.

వేలేరుపాడు రూరల్ : ఎంపిడిఒ కార్యాలయంలో అంగన్వాడీ సిబ్బంది సమక్షంలో కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మయూరి, హెల్త్ డాక్టర్ అగత, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, ఉపాధి హామీ సిబ్బంది, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

పోలవరం : పోలవరం పంచాయతీ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పొడుం పుష్ప, ఎంపిడిఒ ఇఎస్‌ఎస్.శ్రీనివాసరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సర్పంచి జి.సునంద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఎం.లక్ష్మి, జి.ఉషారాణిలు మాట్లాడారు. బాలికలకు గుడ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు.

జీలుగుమిల్లి : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ కె.వెంకటలక్ష్మి, ఎంపిపి కె.పోసమ్మ పాల్గొని మాట్లాడారు. పలు అంశాలపై బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ తులసి, తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - భీమడోలు

ఆగడాలలంక గ్రామంలో ఒక మహిళ(39) ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన యాళ్ల బాలరాజు కుమార్తె ఏలూరులోని ఒక ప్రయివేట్ వ్యాపార సంస్థలో పని చేస్తుంది. తాను పొదుపు చేసుకున్న సొమ్ములను చీటీలుగా వేసేవారు. ఈ విధంగా భద్రపరచుకున్న సొమ్మును వంగాయగూడేనికి చెందిన సరిపల్లి ప్రేమ, తులసితోపాటు ప్రేమ సోదరులైన కానుమోలుకు చెందిన రత్నబాబు, కిరణ్‌లకు అప్పుగా ఇచ్చారు. ఆగడాలలంకలో ఇల్లు కట్టుకునేందుకు అప్పుగా ఇచ్చిన సొమ్మును చెల్లించాలని వారిని కోరారు. దీనిపై అప్పు తీసుకున్న నలుగురు సొమ్ములు ఇవ్వకపోగా, మహిళపై కాల్‌మనీ, ఇతర ఆరోపణలతో ఫిర్యాదు చేస్తామని బెదిరించారు. దీంతో భయాందోళనకు గురైన మహిళ మనస్తాపానికి గురై ఆగడాలలంకలోని నివాస గృహంలో ఫ్యానుకు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తన మరణానికి తన వద్ద అప్పు తీసుకుని తిరిగి చెల్లించని నలుగురు కారకులని రాసిన ఉత్తరం ఒకటి పోలీసులకు వారి దర్యాప్తులో దొరికింది. కేసును భీమడోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.No.1110/2023 in O.S.No.354/2023

పిటీషనరు / వాది:
మణియంగత్ మురళీ కృష్ణ
రెస్పాండెంట్లు / ప్రతివాదులు:
ఏడిద నాగేశ్వరరావు and 2 Others
రెస్పాండెంట్లు / ప్రతివాదులు అడ్రసులు:
1) ఏడిద నాగేశ్వరరావు, తండ్రి: తెలియదు, వయస్సు 60 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.
2) ఏడిద శ్రీనివాస్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, వయస్సు 44 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.
3) బండారు సత్యవతి, భర్త: సుబ్బారావు, తండ్రి: ఏడిద నాగేశ్వరరావు, వయస్సు 42 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.

పై నెంబరు ఐ.ఎ.నెం.1110/2023 సంబంధించి అనేక పర్యాయములు రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు శ్రీ కోర్టు వారి ద్వారాను 1 టు 3 రెస్పాండెంట్లు / ప్రతివాదులకు జనరల్ నోటీసులు మరియు సెక్యూరిటీ నోటీసులు పంపించినప్పటికిన్ని సదరు 1 టు 3 రెస్పాండెంటుల నోటీసులను తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా avoid చేయుచున్నారు. కావున సదరు 1 టు 3 రెస్పాండెంట్లు **ది.01-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల సదరు 1 టు 3 రెస్పాండెంట్లు పరోక్షమందు సదరు పై నెంబరు ఐ.ఎ.నెం.1110/2023 తీర్మానించబడును.

మట్టా రామకృష్ణ
భీమవరం, అడ్వకేట్, భీమవరం.
ది.10-10-24. సెల్: 9391171127

మహారాజశ్రీ భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No.354/2023

వాది: మణియంగత్ మురళీ కృష్ణ
ప్రతివాదులు:
ఏడిద నాగేశ్వరరావు and 2 Others
ప్రతివాదులు అడ్రసులు:
1) ఏడిద నాగేశ్వరరావు, తండ్రి: తెలియదు, వయస్సు 60 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.
2) ఏడిద శ్రీనివాస్ కుమార్, తండ్రి: నాగేశ్వరరావు, వయస్సు 44 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.
3) బండారు సత్యవతి, భర్త: సుబ్బారావు, తండ్రి: ఏడిద నాగేశ్వరరావు, వయస్సు 42 సం॥లు, R/o. డో.నెం.19-12-11(6), బండి వారి వీధి, భీమవరం-1, ప॥గో॥జిల్లా, BJCJC.

పై నెంబరు దావాకు సంబంధించి 1 టు 3 ప్రతివాదులకు అనేక పర్యాయములు రిజిష్టరు పోస్టు ద్వారాను మరియు శ్రీ కోర్టు వారి ద్వారాను దావా సమన్లు పంపించినప్పటికిన్ని సదరు 1 టు 3 ప్రతివాదుల దావా సమన్లు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా avoid చేయుచున్నారు. కావున సదరు 1 టు 3 ప్రతివాదులు **ది.01-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు కావలెను.** లేని ఎడల సదరు 1 టు 3 ప్రతివాదులు పరోక్షమందు సదరు పై నెంబరు దావా తీర్మానించబడును.

మట్టా రామకృష్ణ
భీమవరం, అడ్వకేట్, భీమవరం.
ది.10-10-24. సెల్: 9391171127

ప్రకటన
మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో, తణుకు
F.D.P.No.17/2023 in O.S.No.125/2022

బిట్వీన్:
కోనాల బాలరాజేష్ రెడ్డి, తండ్రి: కోనాల శ్రీనివాస రెడ్డి, 32 సం॥లు, వ్యాపారం, డో.నెం.1-68, ఐనపర్రు గ్రామం, ఇరగవరం మండలం, ప॥గో॥జిల్లా.
...వాది /పిటీషనరు

మరియు

1) కుడుపూడి తారక రామారావు, తండ్రి: పల్లయ్య, 42 సం॥లు, పండ్ల వ్యాపారం, డో.నెం.29-61 మరియు కొత్త నెం.23-59, రామాలయం, పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
2) కుడుపూడి మహేష్‌బాబు, తండ్రి: పల్లయ్య, 40 సం॥లు, పండ్ల వ్యాపారం, డో.నెం.29-61 మరియు కొత్త నెం.23-59, రామాలయం, పెనుగొండ మండలం, ప॥గో॥జిల్లా.
...ప్రతివాదులు /రెస్పాండెంట్లు

వాది, ప్రతివాదులు 1,2 వార్లపై ఓ.ఎస్.నెం.125/2022గా తనఖా బాకీ కొరకై దావా చేసిరి. తరుపరి ఎఫ్.డి.పి.నెం.17/2023గా ఫైనల్ డిక్రీ కొరకు దరఖాస్తు చేయగా 1,2 ప్రతివాదులు సదరు శ్రీ కోర్టు వారి సమన్లు తీసుకొనకుండా avoid అవుచున్నందున శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ఆర్డరు చేసిరి. 1,2 ప్రతివాదులు ఈ ప్రకటన కోర్టు వారి ఉత్తర్వులుగా భావించి **ది.17-10-2024వ తేదీలో కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:00 ని॥లకు వ్యక్తిగతంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు కావలసియున్నది.** లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీసుకొనే చర్యలకు బాధ్యులు కాగలరు.

బండారు సుబ్బారావు
తణుకు, న్యాయవాది, తణుకు.
ది.20-9-24. సెల్:9381784461

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 6/2023 in OS. No. 108/2017

Between:
DHR. Gorre Lakshmi Narasimha Rao
Vs
JDRS. 1. Manda Koteswara Rao
2. Manda Padmavathi

E.P. షెడ్యూలు

West Godavari District, Narasapuram Sub Registry, Narasapuram Mandal, Lakshmaneswram Village.
An extent of 242 sq. yards of site or 202 sq. meteny of Site out of Ac. 0-10 Cents of Land along with asbestors tiled house therein bearing Do.No. 3-73 etc..., situated in R.S No. 87/12, within the following boundaries.
East : Land of Manda Narasimha Rao,
South : House and Site of Manda satyanarayana etc.,
West : Land of Ambati Veera Raghavulu,
North : Site belongs to Chaganti Venkata kumari.
with all easementary rights.

పై ఆస్తిని **DHR** బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారు **ది. 29-10-2024వ** తేదీన **ఉ.గం. 10-30 ని.ల** లగాయతు కోర్టులో వేలములో విక్రయించుదురు. కాబట్టి పుర ప్రజలు సదరు వేలంలో పాల్గొని సదరు ఆస్తిని వేలంలో పాడుకోవలసిందిగా కోర్టు వారు ప్రజలందరికి యిందుమూలముగా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

1. DHR వేల్యు Rs. 4,00,000/-
అమీనా విలువ Rs. 6,50,000/-

శ్రీ గునిశెట్టి శ్రీనివాసరావు
నరసాపురం **DHR** అడ్వకేటు, నరసాపురం
ది.11-10-2024 సెల్: 95531 26234

రతన్ టాటాకు భారతరత్న ప్రకటించాలి

కొయ్యలగూడెం : రతన్ టాటాకు భారతరత్న పురస్కారం ప్రకటించాలని సురక్ష హాస్పిటల్ అధినేత కొండముది దిలీప్‌కుమార్ కోరారు. హాస్పిటల్ ప్రాంగణంలో రతన్ టాటా సంస్మరణ కార్యక్రమం కొయ్యలగూడెం ప్రెస్‌క్లబ్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో తన సంస్థలోని ఏ ఒక్క ఉద్యోగిని తొలగించకుండా కార్పొరేట్ దిగ్గజాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సాధారణ ప్రజలకు సైతం అందుబాటులో ఉండే ధరలతో టాటా ఉత్పాదనలను అందించారన్నారు. ఆయనలో గొప్ప దేశభక్తి ఇమిడి ఉందని, మానవత్వానికి ప్రతిరూపం అన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన జ్ఞాపకార్థం హాస్పటల్లో శుక్రవారం ఉచిత ఒపి నిర్వహించి పలు విభాగాల్లో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.

వ్యాసరచన పోటీల్లో కావ్య శ్రీ ప్రతిభ

ఉంగుటూరు : వ్యాసరచన పోటీల్లో నారాయణపురం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థిని కావ్యశ్రీ జిల్లాస్థాయి రెండో స్థానంలో ఎంపికయ్యారు. ఇంటర్నేషనల్ గర్ల్స్ చైల్డ్ డే బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఈ పోటీలను ఇటీవల నిర్వహించారు. శుక్రవారం ఏలూరులో జరిగిన బహుమతుల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి కావ్యశ్రీకి మెమెంటోతో పాటు రూ.మూడు వేల నగదు బహుమతి అందించారని బాలికకు శిక్షణ ఇచ్చిన ఆ పాఠశాల సాంఘిక సంక్షేమ శాస్త్రం ఉపాధ్యాయుడు గొల్లపల్లి రామారావు వెల్లడించారు.

పేరు మార్పు

దోనాద్రి చిన్న అప్పన్న (కొత్తపేరు) తండ్రి: దోనాద్రి హనుమంతు గతంలో నా పేరు దోనాద్రి చిన అప్పన్న (పాతపేరు) డోర్ నెం.13-202, కొత్తూరు రోడ్డు, సాయినగర్, వెంకటాపురం, ఏలూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు నివసించుచున్నాను. ఇప్పుడు నా పేరును దోనాద్రి చిన అప్పన్న (పాతపేరు) నుండి దోనాద్రి చిన్న అప్పన్న (కొత్తపేరు) దోనాద్రి చిన్న అప్పన్నగా మార్చుకున్నాను. ఈ రోజు నుండి అన్ని తదుపరి లావాదేవీలు కోసం నా కొత్తపేరును ఉపయోగించవలెను.

దోనాద్రి చిన్న అప్పన్న
తండ్రి: దోనాద్రి హనుమంతుడోర్ నెం. 13-202, కొత్తూరు రోడ్డు, సాయినగర్, వెంకటాపురం, ఏలూరు, ఏలూరు జిల్లా, ఎపి.

దస్తావేజులు పోయినవి

మా క్లయింట్ అయిన బలగాని రమేష్ గారు, తండ్రి: వెంకటేశ్వరరావు, 5వ రోడ్డు, తాపీమేస్త్రీ కాలనీ, ఏలూరు, ఏలూరు జిల్లా అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం ఏలూరు ఎస్‌ఆర్‌ఓ కు చెందిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.10582/2004, ది.25-09-2024 తేదిన మా ఇంటివద్ద నుండి ఏలూరు విజయవిహార్ సెంటర్ వద్ద గల జిరాక్స్ షాపుకు జిరాక్స్ తీయించేందుకు వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. సదరు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

పి.డి. ప్రసాద్
అడ్వకేట్
నెహ్రూ కాలనీ, సత్రంపాడు, ఏలూరు-534006

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 07/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
పితాని దుర్గ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: పితాని దుర్గ, W/o. శ్రీను, డోర్ నెం. 24-15-13, శంభునిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల శ్రీనివాస్, S/o. భాస్కరరావు, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 31/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
బొర్రా కనక మహాలక్ష్మి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: బొర్రా కనక మహాలక్ష్మి, W/o. దశరదరావు, డోర్ నెం. 2-95, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-96, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 301/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
కామన రవికుమార్ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: కామన రవికుమార్, S/o. పెదవెంకన్న, డోర్ నెం. 2-97, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-139, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 11/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
మారిశెట్టి రాజమ్మ అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: మారిశెట్టి రాజమ్మ, W/o. అంజమూర్తి, డోర్ నెం. 24-15-44, శంభునిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 15/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
ఆరేపల్లి శ్రీరాములు అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: ఆరేపల్లి శ్రీరాములు, S/o. ఆంజనేయప్రసాద్, డోర్ నెం. 3-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, డోర్ నెం. 3-75, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 345/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
మిద్దే వెంకటేశ్వరరావు అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: మిద్దే వెంకటేశ్వరరావు, S/o. గంగయ్య, డోర్ నెం. 3-77, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, డోర్ నెం. 4-26, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 14-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 329/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
కట్టా మురళి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 35/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
పజ్జూరి వీరమణి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 2-19, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: వేముల సత్యవతి, W/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 15-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628

ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం
O.S. No. 317/2022

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం. **-వాది**
అండ్
బొర్రా సత్యవతి అండ్ అనదర్ **-ప్రతివాది/ప్రతివాదులు**
సమన్స్ టు:
D-1: బొర్రా సత్యవతి, W/o. మార్రాజు, డోర్ నెం. 2-137, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.
D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 14-10-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపా వారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 11-10-2024 ఫోన్: 08814-274628